


# కొలిమి

**మూల వాక్యము:-**

**యెష 31:9** సీయోనులో ఆయన అగ్నియు యెరూషలేములో ఆయన కొలిమియు ఉన్నవి.

**నిర్గమ 19:18** యెహోవా అగ్నితో సీనాయి పర్వతము మీదికి దిగి వచ్చినందున అదంతయు ధూమమయమై యుండెను. దాని ధూమము కొలిమి ధూమము వలె లేచెను. పర్వతమంతయు మిక్కిలి కంపించెను.

**యెరూషలేములో ఉన్న ఆయన కొలిమి చేయు కార్యము:-**

సీయోనులో ఉన్న దేవుని అగ్ని యెరూషలేములో ఉన్న ఆయన కొలిమి అక్కడి ప్రజలను పరిశుద్ధ పరచి నిత్యజీవమును స్వతంత్రించుకొనునట్లుగా చేయును.

**యెష 4:3** సీయోనులో శేషించిన వారికి యెరూషలేములో నిలువబడిన వానికి అనగా జీవము పొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు.

**కొలిమి చేయు పనులు:-**

లోహములను అనగా బంగారు, వెండి, ఇనుము, ఇత్తడి, రాగి.... ఇలా అనేకమైన వాటిని

1. శుద్ధి చేస్తుంది.
2. రూపు నిస్తుంది.
3. పదును పెంచుతుంది.
4. నాణ్యత పెంచుతుంది.
5. మెరుపునిస్తుంది.
6. ఉపయోగపడే, వాడుకొనదగిన వస్తువుగా మారుస్తుంది.
7. విలువ పెంచుతుంది.

**పరిశుద్ధ గ్రంథంలో చెప్పబడిన కొన్ని రకాల కొలిమిలను గురించి గమనిద్దాం:-**

1. **బంగారు కొలిమి :- సామె 17:3**

వెండికి మూస తగినది, బంగారునకు కొలిమి తగినది. హృదయపరిశోధకుడు యెహోవాయే.

- **సామె 27:21** మూస చేత వెండిని కొలిమిచేత బంగారును తాను పొందిన కీర్తిచేత నరుని పరిశోధింపవచ్చును.

- **బంగారమును శుద్ధి చేయబడుట:-**

**1పేతు 1:7** నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్ష వలన శుద్ధపరచబడుచున్నది గదా? దాని కంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై, యేసు క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును.

- **వెండి శుద్ధి చేయబడుట:-**

**యెష 1:22** నీ వెండి మష్టాయెను, నీ ద్రాక్షరసము నీళ్లతో కలిసి చెడిపోయెను.

**యెష 1:25** నా హస్తము నీ మీద పెట్టి క్షారము వేసి నీ మష్టును నిర్మలముచేసి నీలో కలిపిన తగరమంతయు తీసివేసెదను.

**2. ఇనుప కొలిమి:-**

**1రాజు 8:51** వారు ఐగుప్తు దేశములో నుండి ఆ ఇనుప కొలిమిలో నుండి నీవు రప్పించిన నీ జనులను నీ స్వాస్థ్యమునైయున్నారు.

**3. కుమ్మరి యిల్లు - మంటి కొలిమి**

**యిర్మీ 18:1-4** యెహోవా యొద్ద నుండి యిర్మీయాకు ప్రత్యక్షమైన వాక్కు. నీవు లేచి కుమ్మరి యింటికి పొమ్ము, అక్కడ నా మాటలు నీకు తెలియజేతును. నేను కుమ్మరి యింటికి వెళ్లగా వాడు తన సారె మీద పని చేయుచుండెను. కుమ్మరి జిగట మంటితో చేయుచున్న కుండ వాని చేతిలో విడిపోగా ఆ జిగట మన్ను మరల తీసికొని కుమ్మరి తనకు యుక్తమైనట్టుగా దానితో మరియొక కుండ చేసెను.

మట్టి వర్షము వస్తే వర్షపు నీటిలో కలిసి కొట్టుకుపోతుంది. పెద్ద గాలి వీస్తే గాలితో పాటు కొట్టుకుపోతుంది.కాని అదే మట్టిని నీటితో కలిపి ముద్దగా త్రొక్కి సారె మీద ఉంచి ఒక పాత్ర రూపంలోనికి దానిని మార్చి అగ్నితో కాల్చినప్పుడు ఆ పాత్ర గాలి మరియు వర్షమునకు తట్టుకొని ఉండగలుగుతుంది. అగ్నితో కాల్చకపోతే ఆ పాత్రకు పటుత్వము రాదు.

**4. ఇబ్బందుల కొలిమి:- (దైవ చిత్తానుసారముగా కలుగు ఇబ్బందులు)**

**యెష 48:10** నేను నిన్ను పుటము వేసితిని వెండిని వేసినట్లు కాదు ఇబ్బందికొలిమిలో నిన్ను పరీక్షించితిని.

- **స్వంతచిత్తానుసారముగా నడుచుకొనువారికి కలుగు ఇబ్బందులు :-**

**యెష 8:20,21** ధర్మశాస్త్రమును ప్రమాణ వాక్యమును విచారించుడి; ఈ వాక్య ప్రకారము వారు బోధించని యెడల వారికి అరుణోదయము కలుగదు.
అట్టివారు ఇబ్బందిపడుచు ఆకలిగొని దేశసంచారము చేయుదురు. ఆకలిగొనుచు వారు కోపపడి తమ రాజు పేరను తమ దేవుని పేరను శాపములు పలుకుచు మీద చూతురు.

**పైన చెప్పబడిన రీతిగా మన విశ్వాసము కొలిమిలో పరీక్షించబడితే ధృడ విశ్వాసముగా మార్చబడతుంది. అలాకాకుండా కలిగియున్న విశ్వాసము కూడా అల్ప విశ్వాసముగా, అవిశ్వాసముగా మారిపోయే ప్రమాదం కూడా ఉంది.**

అలా ఎప్పుడు జరుగుతుంది అనేది క్రింద చెప్పబోతున్న విషయాలు మనకు తెలియజేస్తాయి:-

కుంపటిలో కాల్చబడినప్పుడు:-

**యిర్మీ 36:23** యెహూది మూడు నాలుగు పుటలు చదివిన తరువాత రాజు చాకుతో దాని కోసి కుంపటిలో వేయగా ఆ **కుంపటిలో నున్న అగ్ని చేత అది బొత్తిగా కాలిపోయెను.**

ఎముకల బట్టీలో కాల్చబడినప్పుడు:-

**ఆమోసు 2:1** యెహోవా సెలవిచ్చునదేమనగా మోయాబు మూడు సార్లు నాలుగు సార్లు చేసిన దోషములను బట్టి నేను తప్పకుండ దానిని శిక్షింతును. ఏలయనగా వారు ఎదోము రాజు **ఎముకలను కాల్చి సున్నము చేసిరి.**

OO

**ముగింపు:- యెష 4:4** తీర్పు తీర్చు ఆత్మ వలనను దహించు వలనను ప్రభువు సీయోను కుమార్తెలకున్న కల్మషమును కడిగి వేయునప్పుడు యెరూషలేమునకు తగిలిన రక్తమును దాని మధ్య నుండి తీసివేసి దాని శుద్ధి చేయునప్పుడు

నీవు కొలిమి అనుభవంలోనికి వస్తే ఇబ్బందుల కొలిమి అనుభవంలోనికి వస్తే నీకు అంటిన మడ్డి, మష్టు తొలగిపోయి నీకు ప్రకాశత కలుగుతుంది. నీవు గుణపరచబడతావు. సకల దుర్గుణాలు నీ నుండి తొలగిపోతాయి. అప్పుడు నీ ప్రకాశత (గౌరవము) పెరుగుతుంది. నీ నాణ్యత (జీవిత విలువలు) పెరుగుతుంది. నీవు శుద్ధి చేయబడిన (పవిత్రుడుగా) వ్యక్తిగా మారతావు. పదును పెట్టబడిన ఆయుధంగా తయారవుతావు. బలవంతుని చేతిలోని బాణముగా ఉంటావు.

కొలిమి అనుభవమును నీవు ఇష్టపడకపోతే, నీవు విలువలు కోల్పోయిన వ్యక్తిగా, దిగజారిపోయిన వ్యక్తిగా మిగిలిపోతావు. ఒక వేళ నీవు కుంపటి, బట్టీ అనుభవంలోనికి వెళ్లావంటే నీ జీవితం బుగ్గిపాలు (బూడిద) అవుతుంది. నీవు దేవుని చేతిలోని పాత్రగా వాడబడాలంటే ఇనుప కొలిమి, ఇబ్బందుల కొలిమి అనే అనుభవము గుండా ప్రయాణించాలి. ఈ అనుభవాన్ని నీవు ఇష్టపడితే నీ జీవితంలో సమూలమైన మార్పులు పరిశుద్ధాత్ముని ద్వారా జరుగుట చూడగలవు. గనుక ఇటువంటి అనుభవము వద్దు అనుకోకుండా ఇట్టి అనుభవాల గుండా వెళ్లుటకు, తట్టుకొనుటకు తగిన శక్తినిమ్మని దేవునిని వేడుకొనుమని కోరుచున్నాను!

**అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక. ఆమేన్...**